

# ఆధారం

ఎమ్. వి. వి. సత్యనారాయణ

జైరాజ్ తన గదిలోంచి బయటికి నడిచాడు.

గుమ్మం దగ్గర బంట్రోతు లేచి నిలబడ్డాడు. గదికి తాళం పెట్టి తాళం చెవులను జైరాజ్‌కి అందించాడు బంట్రోతు.

జైరాజ్ కదలబోతుంటే బంట్రోతు శాల్యూట్ కొట్టాడు.

"వెళ్లిరా!" అన్నట్టు తలూపి పోర్టికోలోంచి కారును బయల్దేర తీశాడు జైరాజ్. గేటు వరకూ వెళ్లాక కారాపాడు. జేబులోంచి ఒకసారి పేపర్ కటింగ్ తీసి చూచుకున్నాడు.

"విలాసంగా గడపాలనుకుంటున్నారా? అయితే 78201కి ఫోన్ చేయండి!" ఇంతే వుంది ప్రకటన.

ఎయిటీన్ పాయింట్‌లో విడివిడిగా ముందు లైన్లలో అచ్చు వేశారు పత్రిక వారు.

చెప్పొద్దూ!

జైరాజ్‌కి ఫోన్ చేయాలని చాలా సరదాగా వుంది. జైరాజ్ లాంటి కెమికల్ ఇంజనీర్‌కి స్వంత ఆఫీసు వుండీ, స్వంత ఫోన్ వుండీ కూడా 78201కి ఫోన్ చేయడానికి ధైర్యం చాలలేదు.

ఆఫీస్ ఫోన్ రికార్డ్సులో 78201 వుండటానికి వీలు లేదు. రికార్డ్సును ఎప్పటికప్పుడు అతడి భార్య గాయత్రి తణిఖీ చేస్తుంది. విలాసానికీ ఆమెకూ చుక్కెదురు. రోగిష్ఠి యిల్లాలు! ఆ మాటకి వస్తే మనస్ఫూర్తిగా జైరాజ్ సుఖపడి చాలా కాలమయింది.

78201కి ఫోన్ చేయాలని అతడు ఉబలాటపడిందీ అందుకే!

చివరికి పత్రికల్లో విలాసాల అమ్మకం కూడా ప్రకటనలు వస్తున్నాయి. వెరీగుడ్! తెలుగు ప్రజలు చాలా అడ్వాన్స్ అవుతున్నారు.

కారు పోనిచ్చాడు జైరాజ్.

పబ్లిక్ టెలిఫోన్ బూత్ వద్ద కారాపాడు.

78201 నోట్ చేయించి డయల్ చేశాడు.

వెంటనే అటువైపు రిసీవర్ ఎత్తినట్లు అర్థమయింది.

"ఎస్ ... ప్లీజ్ ..." శ్రావ్యమైన గొంతు పలికింది.

అది ఆడగొంతో, మగ గొంతో మాత్రం అర్థం కాలేదు. రిసీవర్‌కి అడ్డంగా జేబు రుమాలు పరచి వుంటారు.

"మీ ప్రకటన చూశాను!" అన్నాడు జైరాజ్.

"అలాగా..."

"పర్సనల్‌గా కలుసుకుందామనుకుంటున్నాను!"

"వెరీగుడ్ ... నాక్కావలసిందీ అదే!"

"అడ్రస్..."

"15, రామ్మూర్తి కాలనీ ..."

"రామ్మూర్తి కాలనీ ... ఎటువైపు ..."

"అప్సరా థియేటర్ వీథిలో నాలుగో లైన్ ... అటు వెళ్ళాలి. అంటే ... మార్కెట్ వైపు ... అర్థమయింది కదూ!"

"ఓ.కె..."

"మీరేం పని చేస్తుంటారు?"

"కెమికల్ ఇంజనీర్."

"నైస్ ... సాయంత్రం ఆరు గంటలకు రాగలరా!"

జైరాజ్‌కి గుండెలు గుబగుబలాడాయి. సరికొత్త అనుభవం కోసం మనసు తహతహలాడ్తోంది. సాయంత్రం ఆరు గంటలంటే యింకా రెండు గంటల వ్యవధి వుంది. రెండు గంటల్లో సరికొత్త తరహా స్వర్గంలో విహరించవచ్చునన్నమాట!

"రాగలను!" గుటక పడింది జైరాజ్‌కి.

"సీ ... యూ ... నాకేం గిఫ్ట్ తెచ్చి పెడ్తారు?"

"ఏం కావాలి?"

"గోల్డ్ చెయిన్..."

"ముందే?"

"ఏం! గ్యారంటీ కావాలా?"

"అబ్బే..."

"మీకు ఎయిడ్స్ వ్యాధి వుందేమో నేనడిగానా ...!" అవతల క్లిక్ మంది.

రిసీవర్‌లోకి చాలా క్షణాల వరకు వింటూ వుండి పోయాడు జైరాజ్.

రూపాయి చెల్లించి బూత్‌లోంచి బయటపడ్డాడు.

ఇంటికి వెళ్లాడు. గాయత్రి యథాప్రకారంగా బెడ్ మీద పండుకుని మూలుగుతోంది. భర్తను చూడగానే లేచి సత్తువ తెచ్చుకుని లేచింది.

"లేవక! ఫ్లాస్క్‌లోంచి కాఫీ నేను పోసుకు తాగుతాన్లే!" అన్నాడు జైరాజ్.

అయినా గాయత్రి వినలేదు.

ఆమె ప్రేమ అలాంటిది! అందుకే జైరాజ్ ఆమెకు అన్యాయం చేయడానికి సంకోచిస్తాడు.

కాఫీ గుటక వేస్తూ ఆమె వైపే తేరిపార చూశాడు.

ఆమె తిరిగి వెళ్లి బెడ్ మీద పండుకుంది.

"డాక్టర్ వచ్చి వెళ్లారు" అంది గాయత్రి.

జైరాజ్‌కి కాఫీ పొలమారింది.

ఫోన్‌లో గొంతు ఏమంది? తనకు ఎయిడ్స్ లేదని గ్యారంటీ ఏమిటని కదూ! అంటే ఆమెకు వింత జబ్బుల గురించి తెలుసునన్న మాటే కదూ! ఆరితేరిన జాణ అయి వుండాలి.

ఆమె వల్ల తనకు జబ్బులు అంటుకుని డాక్టర్ల పాలు కాదన్న హామీ ఏమిటి?

ఛ ... ఛ... ఇంట్లో సంసార సుఖం లేక తన పరిస్థితి ఎలా దిగజారింది.

"అరరే ... కాఫీ ... షర్ట్ మీద ఒంపుకున్నారే ..." అంది గాయత్రి.

తలుపు తట్టబోయి ఆగాడు జైరాజ్. గుమ్మానికి కాలింగ్ బెల్ వుందేమోనని పరీక్షగా చూశాడు. బెల్ లేదు. తట్టాడు. తలుపు కొన్ని నిముషాల తర్వాత తెరచుకుంది.

ఆమెకు ముప్ఫయ్యేళ్లుంటాయి. పంజాబీ డ్రెస్ వేసుకుంది. ముప్ఫయేళ్ళ వయసుకంటె తక్కువ వున్నదానిలాగ కనిపించాలని ఆమె చేసిన ప్రయత్నమంతా జైరాజ్ దృష్టిలో పడింది. అయినా ఆమె అందం జైరాజ్‌ను వివశుడ్ని చేస్తోంది.

ఆమె నవ్వుతూ చూస్తోంది.

"లోపలికి రండి!" అంది శ్రావ్యమైన గొంతుతో.

"ఫోన్‌లో మాట్లాడింది ..." కష్టం మీద కళ్ళు తిప్పుకున్నాడు జైరాజ్.

"నేనే..."

జైరాజ్ లోపలికి అడుగువేశాడు. అతడి చేతిని అందుకుంది.

"నీ పేరు?" గుటక వేశాడు జైరాజ్.

"ఏం! పేరు చెప్పకపోతే ఉత్సాహం పుట్టదా!" అతడిని సోఫా మీదికి తోసింది.

డ్రాయింగ్ రూం అందంగా అలంకరించి వుంది. నేల మీద ఎర్రటి తివాచీ గోడలకు ప్రకృతి దృశ్యాలూ, సోఫాకి నాలుగు వైపులా అందమైన కుర్చీలూ, టీపాయ్, టెలిఫోన్ పెట్టి వున్న బల్లా, గుమ్మాలకు చక్కటి తెరలూ, అన్నింటిని మించి డ్రాయింగ్ రూంలో సువాసన —

జైరాజ్ ఆమె వైపు మనోహరంగా చూశాడు.

"నిజమే! ఉత్సాహం పుట్టదు!" చలాకీగా అన్నాడు

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్



జైరాజ్.

"గుడ్ ... భయం పోయింది!" అతడి ఒడిలో తల వాల్చి నడుము చుట్టూ చేతులు వేసింది.

జైరాజ్‌కి నోరు తడారిపోయింది.

నిజంగానే ఈ అనుభవం కొత్తగా వుంది. కొత్త వ్యక్తి! కొత్త పరిసరాలు! కొత్త చేతులు! కొత్త చేతలు! సరికొత్త స్వర్గం!

"బెడ్ రూంకి వెళ్దామా?" అతడి జుత్తు పట్టుకుని ముందుకు వంచుకుంది.

జీవుడు గిలగిలలాడాడు.

ఆమె అతడి జుట్టు వదిలిపెట్టి తలుపు వైపు వెళ్లింది. తలుపు మూస్తూ ఒకసారి బయటికి చూసింది. తరువాత తలుపు గొళ్లెం పెట్టేంది. అతడ్ని సమీపించి అతడి షర్ట్ విప్పింది. డ్రాయింగ్ రూంలో హాంగర్ స్టాండ్ మీదికి షర్ట్ విసిరింది.

"ఆ జేబులో గొలుసు వుంది!" గొణిగాడు జైరాజ్.

ఆమె చలాకీగా షర్ట్ అందుకుని జేబు తడిమింది. చిన్న గాజు పెట్టె బయటికి తీసింది. ముద్దు పెట్టుకుంటూ పెట్టె తెరచి గొలుసును మెడలో వేసుకుంది.

"థాంక్స్! ముందే యిచ్చేశారు!"

"నువ్వు ఎలాంటి సుఖం యివ్వగలవో ఊహించాను."

ఆమె కొంటెగా తలూపి అతడిని బలవంతంగా లేపి తన భుజాల మీద అతడి చేతులు వేసుకుని లోపలి గది వైపు దారి తీసింది.

* * *

తెల్లవారుతుంటే ఆ యింట్లోంచి బయటపడ్డాడు జైరాజ్.

పార్క్ చేసిన కారు వైపు అడుగులు వేశాడు. ఫ్లోరసెంట్ ట్యూబ్ లైట్స్ కాంతిలో కారును స్టార్ట్ చేశాడు. కారు కొంత దూరం వెళ్ళాక కారులో ఎవరో మసలుతున్నట్టు తోచింది.

రియర్ వ్యూ మిర్రర్ సర్దుబాటు చేసుకుని వెనకసీట్లోకి చూశాడు జైరాజ్. అతడి గుండె ఝల్లుమంది.

వెనక సీట్లో కూర్చున్న వాడిని ఎక్కడా చూసినట్టు అతడికి గుర్తుకు రాలేదు. అతడి మొహంలో ఏ మూల వెతికినా జైరాజ్‌కు సామ్యత వున్నట్టు తోచలేదు. చిన్న మొహం, కొద్దిగా పెరిగిన పిల్లి గడ్డం, కలిసిపోయిన కనుబొమలూ, ముడతపడిన నుదురూ, గొర్రె బొచ్చులాగా నిక్కబొడిచిన తల వెంట్రుకలూ, చూపుల్లో ఒక రకమైన నిర్లక్ష్యమూ అవహేళనా - జైరాజ్‌ను వణికించాయి.

"యూ ఆర్ కరెక్ట్! నేనంటే నీకు తెలియదు! అట్టే బుర్ర పగలకొట్టుకోవద్దు - గుర్తు తెచ్చుకోవడానికి!"

అతడి మాట కూడా యినుప రేకు మీద గీత గీసినట్టుంది.

"ఎవరు నువ్వు!" అడిగాడు జైరాజ్.

"నను నన్నే పేరునైనా పిలువ్! మాధురి నన్ను మీ యిల్లు చూసి రమ్మంది!" అన్నాడు వెనక సీట్లోని వ్యక్తి.

"మాధురి! ఎవరామె!"

"నీ సరికొత్త స్వర్గం!"

నాలుక కరచుకున్నాడు జైరాజ్. తాను యింతసేపూ గడిపిన ఆమె పేరు మాధురి అన్న మాట! ఎంత మధురమైన పేరు! అయితే తను ఆమెలో కొత్త స్వర్గం వెతుక్కున్న దాఖలా ఈ యినుప రేకు మీద గీత గాడికి మాధురి చెప్పెయ్యడం ఏమీ బాగుండలేదు.

ఛ ... ఛ ...

"ఇంతకూ నువ్వు ..."

"నీ నీడను. నీ వివరాలు తెలుసుకు రమ్మని మాధురి నన్ను పంపింది. తర్వాతర్వాత నీ యింటి నిరు నామాతో మాధురికి పని పడవచ్చును."

"నాన్సెన్స్ ... ఆ అవసరం పడదు ..."

"కంగారుపడక! ఎవరైనా ఎప్పుడు ఎలాంటి అవసరం పడ్తుందో ఎవరు మాత్రం జోస్యం చెప్పగలరు! మాధురి మాత్రం నువు అందించిన స్నేహానుభూతిని మరచిపోలేదు."

"కవిత్వం ఒకటేమిటి నీ మొహానికి! వేశ్యకు స్నేహం ఏమిటి!" కారాడు జైరాజ్. "ముందు కారు దిగు! నీ కవిత్వం ఆవిడ దగ్గర వెలగబెట్టు. గోల్డ్ చెయిన్ అక్కరలేకుండానే సుఖం అందిస్తుందేమో!"

ఆగంతకుడు పకపక నవ్వాడు.

"అల్లరి చేసుకోవద్దు జైరాజ్! ఏ బీట్ కానిస్టేబుల్ కూడా నీ కారులో నన్ను చూసి ఊరుకోడు. [illegible] అలాంటివి! అన్నగా మీ యింటికే పోనీ 'బాబా'!

అట్టే వేషాలకు పోవద్దు. వింటున్నావా?"

జైరాజ్‌లో సంతోషం మొత్తం యిగుర్చుకుపోయింది. చేసేది లేక కారును తన యింటి ముందాపాడు.

"గుడ్ బాయ్ ...!" ఆగంతకుడు కారు దిగాడు.

"మాధురి నీకేమవుతుంది?" అడిగాడు జైరాజ్.

"ఏమవుతుంది? పెళ్లి చేసుకున్న తర్వాత ..." చీకట్లో కలిసిపోయాడు ఆగంతకుడు.

3

తలుపు తెరచింది గాయత్రి.

అతడిని చూసి ప్రశ్నార్థకంగా పెదిమలు కదపబోయింది.

"నేనెవరో మీకు తెలియదు. అఫ్‌కోర్స్! మీ వారికి తెలుసుననుకోండి!" అన్నాడు ఆగంతకుడు.

"వారు ఈ సమయంలో తన ఆఫీస్‌లో వుంటారు" అంది గాయత్రి.

"వారికి కవర్ యివ్వండి! ఇప్పుడు ఆఫీస్‌లో యివ్వలేను" ఆగంతకుడు కవరందించాడు.

"ఏమిటిది! ఫోటోల్లాగా వున్నాయి" కవరందుకుని అంది గాయత్రి.

"అవును. మీ వారికి తెలుసు!" ఆగంతకుడు వెనక్కి తిరిగాడు.

తలుపు వేసుకోబోయింది గాయత్రి.

అతడు వెళ్ళకుండా ఆగి "ఒకసారి మీ వారిని ఫోన్ చేయమనండి! మాధురి ఫోన్ కోసం ఎదురు చూస్తోందని చెప్పండి" అన్నాడు.

"మాధురా! ఎవరామె?"

"మీ వారికి తెలుసు?" అతడిక ఆగలేదు.

గాయత్రి మొహంలో రంగులు మారాయి. వ్యవహారం తాయని అతడికి తెలుసుకాబోలు - ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ వెళ్లిపోయాడు.

గాయత్రికి మనసు మనసులో లేదు.

మాధురి ఎవరు! తన భర్తకు ఏ సందర్భంలో పరిచయమైంది? ఛీ ... ఛీ... ఈ మగజాతికి బుద్ధి అంటూ లేదు.

గాయత్రి చిరాకు పడ్తూనే కవర్ తెరచింది.

అన్నీ కలర్ ఫోటోలే!

అన్నిట్లో జైరాజ్ వున్నాడు. అతడి ఒంటి మీద చొక్కా లేదు.

కేవలం పాంటుతో బెడ్ మీద దొర్లుతున్నాడు వివిధ భంగిమల్లో.

ఆ బెడ్ తమ ఇంటి బెడ్ కాదు. అయినా అలాంటి భంగిమల్లో ఫోటోలు తీయించుకోవడానికి ఆయనకేం పిచ్చి పట్టలేదు కదా! భార్య రాగానే ఎన్ని దురలవాట్లు వున్నా భర్త మారతాడంటారు. ఇదేమిటో ఈయనకి ఈ వయసులో ఆడపిచ్చి పట్టింది.

కారాలూ, మిరియాలూ నూరుతూ వుండిపోయింది గాయత్రి. జైరాజ్ ఇంటికి రాగానే ఉరుము లేకుండా పడిన పిడుగులాగా భర్త మీద పడిపోయింది. కోపావేశాల ముందు తాను ఖాయిలాపడిన సంగతి కూడా మరచిపోయింది గాయత్రి.

జైరాజ్ మొహాన ఫోటోలు విసరికొట్టింది.


"ఎవత్తె అది? అదేనా ఈ ఫోటోలు తీసింది?"

క్లాసిక్
సీకాయి షాంపూ మరియు కండీషనర్
(వనమూలికలతో)










రూ. 1 మాత్రమే

సీకాయ, వనమూలికలు, బెర్ పొడరు, ఉసిరిక రసం, బ్రహ్మి ఆకులు మరియు నీలి భృంగామ్లకలచే తయారు చేయబడినది ''క్లాసిక్ షాంపు''

పరిశుభ్రత, తాజాదనం మరియు ఆరోగ్యవంతమైన తలస్నానానికి ఉపయోగించే క్లాసిక్ షాంపును భారత దేశంలో తయారుచేయువారు

క్లాసిక్

కాస్మెటిక్ ఇండస్ట్రీస్

1-82, చైతన్యపురి, హైదరాబాద్-500 036

గదిపింది గాయత్రి.

జైరాజ్ గుటకవేశాడు.

''మిమ్మల్ని ఒకసారి ఫోన్ చేయమంది ఇల్లాలు. ఫోన్ నెంబర్ తెలుసా?'' వెటకారమాడింది గాయత్రి. అంతటితో వదలలేదు.

''పాపం! మర్చిపోయారేమో—'' తిరిగి ఎకసక్కెం చేసింది.

జైరాజ్ నరాలు కూడదీసుకుని నమ్మకంగా చెప్పాడు.

మాధురి ఎవరో తనకి తెలియదు. ఆ ఫోటోలు ఒక లాడ్జ్ గదిలోనని చెప్పాడు. ఇందాకవచ్చిన స్నేహితుడే ఆ ఫోటోలు తీసినట్టు చెప్పాడు.

మాధురి అనేది హోటల్ పేరని గుర్తుకు వచ్చినట్టు చెప్పాడు. ''వాడో ప్రాక్టికల్ జోకర్. ఎప్పుడూ నమ్మకవాడిని!'' అన్నాడు.

గాయత్రి మరో లాజికల్ పాయింట్ పట్టేసింది.

''ఇల్లు వుండగా మీరు లాడ్జి గదికి ఎప్పుడు వెళ్ళారు. వెళ్లినట్టు కూడా నాకు ఎప్పుడూ చెప్పలేదే!''

జైరాజ్ నిర్ఘాంతపోయాడు.

తన కొత్త అలవాటు ఇంత విపత్కరమైన పరిస్థితిని కల్పించగలదని అతడు ఊహించలేదు. గాయత్రికి ఎలా నచ్చచెప్పడం. ఎలా నమ్మించడం. ''నువు నన్ను సందేహిస్తున్నావు గాయత్రి!'' అన్నాడు జైరాజ్. అన్నాడే కాని భార్య మొహంలోకి మాడలేకపోతున్నాడు.

అతడిని బతికించడానికన్నట్టు టెలిఫోన్ గణగణ మ్రోగింది. అటు పరుగెత్తాడు జైరాజ్.

రిసీవర్‌లో ఆగంతకుడి గొంతును గుర్తు పట్టాడు జైరాజ్.

''ఎందుకు ఫోన్ చేశావు. ఇంకా ఏం చేద్దామని?'' అరిచాడు జైరాజ్.

''మాధురితో నువు అనుభవించిన స్వర్గం తాలూకా ఫోటోలు నీ కారులో ఇప్పుడే వేశాను. వెళ్లి చూసుకో!''

''నాన్సెన్స్...బ్లాక్‌మెయిలింగా!''

''ఫ...ఫ...రికార్డ్ భద్రపరచుకోవడానికి, డబ్బాల్!''

''నో...నేను నమ్మను...''

''ఫోటోలు చూచి సంతోషపడు...!'' అవతల క్లిక్ మంది. జైరాజ్ రిసీవర్‌ని క్రెడిల్ చేసి గారేజీ వద్దకు పరుగెత్తాడు. కారు కిటికీ అద్దం పగిలిపోయింది. గుండె గుబగుబలాడుతుండగా సీటు మీదికి చూశాడు. ఫోటోల కవర్ అని చూడగానే అర్థమయింది. వణుకు తున్న చేతుల్తో కవరందుకున్నాడు.

రంగు రంగుల ఫోటోలు.

అన్నింటిలో మాధురి, జైరాజ్ అసభ్య భంగిమల్లో స్పష్టంగా ముద్ర పడ్డారు. అతడికి మస్తిష్కంలో మంచుముక్కలు కూరినట్టయింది.

తాను సింగిల్‌గా వున్న ఫోటోలకే గాయత్రి ఇంత రాద్ధాంతం చేస్తోంది. ఇప్పుడు శృంగార చిత్రాలు కూడా ఆమె కంట పడితే—

గదిలోంచి గాయత్రి పిలుస్తోంది.

''ఏమండీ...మీకు ఫోన్...మీకు ఫోటోలు తీసిన లాడ్జి ఫ్రెండే...డబ్బుతో అవసరం పడిందట!''

''డబ్బా?'' గుటక వేశాడు జైరాజ్.

''ఆ, ఇందాక మీరిస్తానన్నారట కదూ, లక్షా యాభై వేలట,! నిజంగానే మీ వాడు ప్రాక్టికల్ జోకరండీ బాబూ...నేనేమిటో అనుకున్నాను...''

## 4

కారు దిగి నడక ప్రారంభించాడు జైరాజ్. అతడి చేతిలో బ్రీఫ్ కేసు వుంది. మెయిన్ రోడ్ విడిచిపెట్టి ప్రక్క రోడ్లో పార్కువైపు నడిచాడు. పార్కులో ప్రవేశించి అటూ ఇటూ చూచి ఆరో బల్ల ముందుకు కదిలాడు.

బల్ల మీద కూర్చుండి బ్రీఫ్ కేసును బల్ల కింద వుంచి మరోసారి చుట్టూ చూశాడు.

ఆగంతకుడు జైరాజ్‌కి ఎటూ చూడవద్దని, ఆరో బల్ల ముందు కూర్చుండి బల్ల కింద బ్రీఫ్ కేస్ వుంచి తిరిగి కారు దగ్గరకు వెళ్లిపొమ్మని హెచ్చరించాడు. పోలీసులకు చెప్పకూడదనడం మామూలే.

జైరాజ్ చటుక్కున లేచి పార్కులోంచి బయట పడ్డాడు. కారును సమీపించే వరకు తల తిప్పలేదు. కారులో కూర్చుంటూ చూశాడు.

సీట్లో కవర్ వుంది.

కవర్‌లో నెగెటివ్స్ వుంటాయే మో!

కవర్ తెరచి చూచి నిరాశకు గురయాడు జైరాజ్

''వెరీ గుడ్! ఇక ఇంటికి వెళ్లిరా'' అని రాసిన కాగితం మాత్రమే వుంది.

కవర్ బయటకి విసిరికొట్టి కారును బయల్దేరదీశాడు.

పార్కులో వదలిపెట్టిన బ్రీఫ్ కేసు కోసం ఎవరు వస్తారు? ఆగంతకుడా! మాధురా! తన శృంగార లీలలు నెగెటివ్స్ ఎలా అందుతాయి.

జైరాజ్ నిర్లక్ష్యంగా నవ్వాడు.

కారును ఇంటిముందాపాడు.

గాయత్రికి ఇంజెక్షనిస్తున్నాడు డాక్టర్. జైరాజ్‌ను చూచి విష్ చేసి కిట్ సర్దుకుని వెళ్లిపోయాడు.

గాయత్రి భర్తను నవ్వుతూ చూచి ''ఏమంటాడు మీ ప్రాక్టికల్ జోకర్?'' అంది.

జైరాజ్ అతి కష్టం మీద గాభరా అణుచుకున్నాడు ''కవరందించాడా?''

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

"లేదు. ఏం కవర్?"

జైరాజ్ ఫోన్ దగ్గర కాచుకున్నాడు.

టెలిఫోన్ కాల్ వచ్చింది. ఒకే ఒక్క మాట.

"నెగెటివ్స్ పంపించడం లేదు"...అంది మాధురి

ఆమె మాట తర్వాత మరో వ్యక్తి ఆమెతో గుసగుస లాడినట్టు వినబడయింది. బ్రీఫ్ కేసు తెరచినట్టు వినబడు.

"ఢాం!" చెవులు పగిలే శబ్దం. జైరాజ్ చటుక్కున రిసీవర్ క్రెడిల్ చేశాడు.

* * * *

"మీ కోసం ఎవరో వచ్చారు" అంది గాయత్రి.

జైరాజ్ డ్రాయింగ్ రూంలోకి నడిచాడు. అంతకు ముందు కారులో వచ్చిన వ్యక్తి కాడతడు. ఈ వ్యక్తి హుందాగా వున్నాడు. ట్వేడ్ సూట్ వేసుకున్నాడు. చేతిలో సిగరెట్ వుంది.

"మీకు మాధురి తెలుసా?"అడిగాడుసూట్‌వాలా.

తన భార్య ఎక్కడ వింటుందోనని బెదురు బెదురుగా లోపలికి చూశాడు జైరాజ్.

గుటకవేసి "మీరెవరు సార్"అన్నాడు.

"నన్ను డిటెక్టివ్ శిరీష్ అంటారు."

జైరాజ్‌కు తిరిగి వెన్నెముకలో మంచు ముక్కలు దూరాయి.

"మీరెందుకు వచ్చారో తెలుసుకోవచ్చునా సార్!"

"మాధురీ, ఆమె భర్త మీకెలా తెలుసు"

జైరాజ్ తిరిగి గతుక్కుమన్నాడు.

"వారు నాకు తెలుసునని తిరిగి మీకెలా తెలుసు?"

ఎదురు ప్రశ్న అడిగాడు జైరాజ్.

"హరికి మీరిచ్చిన బ్రీఫ్ కేసులో—

బ్రీఫ్ కేసా?

మీ వేలి ముద్రలు గతంలో సేకరించినవి మావద్ద వున్నాయి."

"గతంలో నా వేలిముద్రలు"...

"కంగారుపడకండి! గతం అంటే నిన్న ఉదయం

"నా వేలిముద్రల అవసరం ఎలా వచ్చింది?"

బ్రీఫ్ కేసులో మీరు కొన్న వస్తువు వివరాలున్నాయి. ఆ బ్రీఫ్ కేసు మాధురి ఇంట్లో వాళ్ల శవాలకు అవతల...

"శవాలు!" నాటేజిట్!


బ్రీఫ్ కేసులో మీరు అమర్చిన డివైజ్ పేలింది. వాళ్లిద్దరూ తునాతునకలైపోయారు. మీ దురదృష్టం. మీ వేలి ముద్రలూ, వస్తువు కొన్న వివరాలూ భద్రపరచినట్టు వున్నాయి.

అప్పుడు గుర్తొచ్చింది జైరాజ్‌కి.

ఎక్స్‌ప్లోజివ్స్ లూజ్ అవుతుంటే షర్ట్ జేబులోంచి దొరికిన కాగితం తీసి లూజ్ తగ్గించాడు.

"వాళ్ల మరణానికి మీరే బాధ్యులు! యామ్ ఐ కరెక్ట్?"

డిటెక్టివ్ శిరీష్ మాటలు అతడికి వినిపించడం లేదు.




మనసంతా గందరగోళమైపోతోంది.

* * * *

పాఠకులూ!

డిటెక్టివ్ కందిన వస్తువు కొనుగోలు వివరాలేమిటో చెప్పగలరా? అవే అతడి నేరాన్ని ఎలా పట్టించాయి?

* * * *

సొల్యూషన్:

మాధురికి జైరాజ్ కొనిపెట్టిన బంగారు చెయిన్ తాలూకా రశీదు.

21-8-91